A1TV NEWS

# ఆంధ్ర ప్రగతి

తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 52 ఆదివారం- 20 -ఆగస్ట్ - 2023 పేజీలు 4. వేల :4 /

## యూఎస్ తిప్పి పంపిన విద్యార్థులకు అండ

**- విదేశాంగ దృష్టికి సమస్యను తీసుకెళ్లాలని నిర్ణయం**

అమరావతి,అగస్టు19(
:ఏపీ విద్యార్థులతో సహా కొంతమంది భారతీయ విద్యార్థులను అమెరికా ఇమ్మిగ్రేషన్ సంస్థ అక్కడి నుంచి తిప్పి పంపిన నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం చర్యలు తీసుకున్నది. గత కొద్ది రోజులుగా ఏపీ విద్యార్థులతో సహా, భారతీయ విద్యార్థులను అమెరికా ఇమ్మిగ్రేషన్ అధికారులు తిప్పి ఇండియాకు పంపించేస్తున్న నేపథ్యంలో సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గారు ఈ అంశంపై దృష్టి సారించారు. విద్యార్థులంతా వారి ఉన్నత చదువుల కోసం వ్యాలిడ్ వీసాను కలిగి ఉన్నారని.. వారి కెరీర్‌ను దృష్టిలో ఉంచుకుని వీలైనంత త్వరగా విద్యార్థుల సమస్యను పరిష్కరించాలని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖను కోరనున్నారు. అమెరికా వీసా ఉన్నంతమాత్రాన ఆ దేశంలోకి ప్రవేశమనేది గ్యారెంటీ కాదనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించింది. అమెరికా వెళ్లే విద్యార్థులు యూఎస్ ఇమ్మిగ్రేషన్ (పోర్ట్ ఆఫ్ ఎంట్రీ) వద్ద కస్టమ్స్, బోర్డర్ ప్రొటెక?షన్ (సీబీపీ) అధికారులు అడిగే అన్ని ప్రశ్నలకు సరైన సమాధానాలు ఇవ్వాలి. తమ ప్రవేశం ఎందుకనే అంశాన్ని చెప్పి వారిని ఒప్పించగలగాలి. ఈ క్రమంలో అధికారులు అడిగే ఆర్థికపరమైన రుజువులు, ఇతర ధ్రువీకరణ పత్రాలు, అమెరికా ఇమ్మిగ్రేషన్, నాన్ ఇమ్మిగ్రెంట్ వీసాలపై అవగాహన, తాము చదవబోతున్న యూనివర్సిటీ, కోర్సులు, తదితర అంశాలపై పరిజ్ఞానాన్ని పెంపొందించుకోండని ప్రభుత్వం సూచించింది. అలాగే అధికారులు అడిగే అన్ని ప్రశ్నలకు సరైన సమాధానాలు ఇవ్వండి. పేరున్న ఏజెన్సీలైతే మంచిది..అమెరికా నుంచి బహిష్కరణకు గురైన విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సంస్థ అయిన ఏపీఎన్ఆర్‌టీఎస్‌ను సంప్రదించాలని ఆ సంస్థ అధ్యక్షులు వెంకట్ ఎస్. మేడపాటి తెలిపారు. ఇది ఎన్నారై సేవలతోపాటు ఉన్నత చదువులకు విదేశాలకు వెళ్ళే విద్యార్థులకు విదేశీ విద్యకు సంబంధించి అడ్మిషన్, కౌన్సెలింగ్ ప్రక్రియ, అమెరికా వెళ్లే ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అక్కడకు వెళ్లాక పాటించాల్సిన పద్ధతులు, లాంగ్‌టర్మ్ ట్రాకింగ్ తదితర అంశాలపై సేవలు అందిస్తోంది. కొన్ని విదేశీ విద్య కన్సల్టెంట్లు, సంస్థలు, ఏజెన్సీలు విద్యార్థులకు తప్పుడు హామీలిచ్చి మోసం చేసే అవకాశం కలదు.

## బీజేపీ కోసం ప్రతి సంస్థలో ఆరెస్సెస్ తన వ్యక్తులను చొప్పిస్తోంది: రాహుల్ గాంధీ

**- బీజేపీకి ఆరెస్సెస్ మాతృ సంస్థ అన్న రాహుల్ - కేంద్ర మంత్రులెవరు వారి శాఖలను నిర్వహించడం లేదని వ్యాఖ్య**

**- ఆరెస్సెస్ వ్యక్తుల సూచనల ఆధారంగానే శాఖలు నడుస్తున్నాయని ఆరోపణ**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ లడఖ్ పర్యటనలో ఉన్న సంగతి తెలిసిందే. ఈరోజు ఆయన అక్కడ మీడియాతో మాట్లాడుతూ ఆరెస్సెస్ పై తీవ్ర విమర్శలు గుప్పించారు. దేశంలోని ప్రతి సంస్థలో తన మనుషులను ఆరెస్సెస్ చొప్పిస్తోందని ఆరోపించారు. కేంద్రంలోని బీజేపీకి మాతృ సంస్థ ఆరెస్సెస్సేనని చెప్పారు.
బీజేపీ కోసం ఆరెస్సెస్ అన్ని వ్యవస్థల్లో తన మనుషులను పెడుతోందని అన్నారు. కేంద్ర మంత్రులెవరూ వారి శాఖలను నడపడం లేదని, ఆయా శాఖల్లో ఆరెస్సెస్ నియమించిన వాళ్లు వాటిని నడుపుతున్నారని చెప్పారు. వారు సూచించిన విధంగానే శాఖలు నడుస్తున్నాయని అన్నారు. శాఖల్లో ఏం జరగాలనేది వారే సూచిస్తారని... ఈ విషయాన్ని మంత్రులను అడిగినా చెపుతారని వ్యాఖ్యానించారు.



## పంచాయతీరాజ్ శాఖ

# అధికారుల నిర్లక్ష్యం...

**- అవస్థలు పడుతున్న కాలనీవాసులు. -స్పందన అంటే అంతా అలుసా**

**-ప్రభుత్వానికి తప్పుడు సమాచారం ఇస్తున్న పంచాయతీరాజ్ శాఖ అధికారులు**

**- రోడ్డు వేయకుండా వేస్తున్నట్లు సమాచారం**

ఆంధ్ర ప్రగతి బండి ఆత్మకూరు ఆగస్టు 19:.
మండల కేంద్రమైన బండి ఆత్మకూరు గ్రామంలో ఐదవ వార్డులో 8 లక్షల రూపాయలతో మూడు సంవత్సరాల క్రితం నిధులు మంజూరు అయ్యాయి. అప్పట్లో రోడ్డు వేయడానికి ఉన్న బండ పరుపును పెరికివేశారు. ఆరోజు నుండి ఈరోజు వరకు పంచాయతీరాజ్ శాఖ అధికారులు ఆ రోడ్డుకు మంజూరైన మెటీరియల్ను పంచాయతీరాజ్ శాఖ అధికారులు పక్కదోవ పట్టించారు. ఆ కాలనీలో ఇంతవరకు రోడ్డు వేయకపోవడంతో గుంతల మాయమై వర్షాకాలంలో చిన్నపాటి వర్షానికే వర్షపు నీరు వెళ్ళడానికి లేక నిల్వ ఉండి, బురద, దోమల వల్ల కాలనీ వాసులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. ఈ సమస్య విషయమై అధికారులకు, జగనన్నకు చెబుదాం 1902 ద్వారా ఫిర్యాదు చేసిన కాలనీవాసులను సంప్రదించకుండా, రోడ్డు పనులు జరుగుతున్నట్లు త్వరలో ముగిస్తాము అని చెప్తూ ప్రభుత్వానికి నివేదికలు పంపడం ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్య ధోరణికి పరాకాష్ట.. ఇంతవరకు 10 శాతము పనులు చెయ్యకపోయినా పంచాయతీ రాజ్ అధికారులు ప్రభుత్వానికి పనులు జరుగుతున్నట్లు నివేదికలు పెట్టడం ఎంతవరకు సబబు... ప్రభుత్వము ఎంతో ప్రతిష్టత్మకముగా చేపడుతున్న స్పందన పంచాయతీ రాజ్ శాఖ అధికారులు అభాసుపాలు చేస్తున్నారు.. కనుక ఆ కాలనీ వాసుల ఇబ్బందులను పరిష్కరించ వలసినదిగా కాలానివాసులు కోరుతున్నారు... నిర్లక్ష్యం చేస్తున్న పంచాయతీరాజ్ అధికారులపై తగు చర్యలు తీసుకొనవలసినదిగా కాలానివాసులు కోరుతున్నారు.





## ఈ కారణం వల్లే పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు వెళ్తున్నాయి

**-: గుడివాడ అమర్ నాథ్**

ఏపీ నుంచి పరిశ్రమలు వెళ్లిపోతున్నాయంటూ విపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఏపీ పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్ నాథ్ విమర్శించారు. రాష్ట్రం నుంచి ఒక్క పరిశ్రమ కూడా వెళ్లడం లేదని, వ్యాపార విస్తరణలో భాగంగానే ఇతర రాష్ట్రాలకు వెళ్తున్నాయని చెప్పారు. రాష్ట్రానికి ఉన్న 974 కిలోమీటర్ల సముద్ర తీర ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ప్రతి 40 కిలోమీటర్లకు ఫిషింగ్ హార్బర్ కానీ, పోర్టు కానీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. గతంలో రాష్ట్రంలో 4 పోర్టులు ఉండేవని, తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత 10 హార్బర్ల నిర్మాణాన్ని చేస్తున్నట్టు తెలిపారు. రూ. 3,500 కోట్లతో ఫిషింగ్ హార్బర్లను నిర్మిస్తున్నట్టు వెల్లడించారు.

## ఆర్యవైశ్యులకు అండగా ఉంటాం

**- వ్యాపారాలు సజావుగా సాగేలా చూస్తాం**

**- రాజకీయ అండ కావాలని లోకేశ్‌ను కోరిన వైశ్యసంఘం**

విజయవాడ,అగస్టు19 :
టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆర్యవైశ్యులు స్వేచ్ఛగా వ్యాపారాలు చేసుకునే అవకాశం కల్పిస్తామని టిడిపి నేత లోకేశ్ హామీ ఇచ్చారు. అనవసరమైన పన్నుల భారాన్ని తగ్గించి వ్యాపారాలను ప్రోత్సహిస్తామన్నారు. జగన్మోహన్ రెడ్డి జె-ట్యాక్స్ విధానాల కారణంగా ఆర్యవైశ్యుల వ్యాపారాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని రకరకాల పన్నులతోపాటు జె-ట్యాక్స్ కోసం వ్యాపారులను వేధింపులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వం అక్రమాలను ప్రశ్నించిన వ్యాపార ప్రముఖులపై దాడులు, హత్యలకు పాల్పడుతున్నారు. ఒంగోలులో సుబ్బారావు గుప్తాపై గంజాయి కేసు బనాయించి జైలులో పెట్టారు. నంద్యాల మండీ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు తిరువీధి వెంకటసుబ్బయ్య కిరాతకంగా చంపిన రౌడీలు దర్జాగా రోడ్లపై తిరుగుతున్నారు. వీటన్నిటిపైనా టిడిపి విచారన చేయిస్తుందన్నారు. ఆర్యవైశ్య కార్పొరేషన్‌కు నిధులు కేటాయించి, చిరువ్యాపారులకు సబ్సిడీరుణాలు అందజేస్తామని అన్నారు. . ఆర్యవైశ్యులకు రాజకీయంగా అవకాశాలు కల్పిస్తామని కూడా లోకేష్ అన్నారు. టీడీపీ యువనేత లోకేష్‌కు విజయవాడ పశ్చిమ నియోజకవర్గం వన్ టౌన్ ఆర్యవైశ్య నేతలు వినతిపత్రం సమర్పించారు. 'టీడీపీ పాలనలో ఆర్యవైశ్యులకు దక్కిన గౌరవం, అందిన అవకాశాలు మరువలేనివి. ఎన్నికల్లో సీట్లు, నామినేటెడ్ పదవులు, వివిధ స్థానాల్లో పదవులు ఇచ్చి ప్రోత్సహించారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ పెట్టి నిధులు కేటాయించిన ఘనత చంద్రబాబుది. వైసీపీ అధికారంలోకి వచ్చాక మా కార్పొరేషన్‌కు నిధులు కేటాయించలేదు. మీరు అధికారంలోకి వచ్చాక జనాభా దామాషా ప్రకారం మాకు నిధులు కేటాయించాలి. నామినేటెడ్ పదవుల్లో దామాషా ప్రకారం అవకాశాలివ్వాలి. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం సీటును ఆర్యవైశ్యులకు కేటాయించాలి. మంత్రివర్గంలో, పార్టీ పదవుల్లో తగిన ప్రాధాన్యతనివ్వాలని లోకేష్‌ను ఆర్యవైశ్యులు కోరారు.



# జాతీయ రహదారి భూ సేకరణ క్లైములు క్లియర్ చేయండి

## -రెవెన్యూ అంశాలలో నిర్ధేశించిన లక్ష్యాన్ని చేధించండి.

## -రెవెన్యూ అధికారులను ఆదేశించిన జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

అంధ్రప్రగతినంద్యాల, ఆగస్టు 19:
ప్రభుత్వం నిర్దేశించిన రెవిన్యూ అంశాలను కాల పరిమితి లోపు పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో, అంకితభావంతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి అన్ని మండలాల తాసిల్దారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో భూసేకరణ, పిఓఎల్ఆర్ రీ సర్వే, చుక్కల భూములు, ఓటర్ల జాబితా సవరణ, కోర్టు కేసుల సత్వర పరిష్కారం తదితర రెవిన్యూ అంశాలపై తాసిల్దార్ లతో జాయింట్ కలెక్టర్ సమీక్షించారు.



ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 340సి, 167కె జాతీయ రహదారుల భూములకు సంబంధించి భూ సేకరణ పూర్తయి పెండింగ్లో ఉన్న క్లైమ్ లను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత నివేదికలను ఈనెల 24వ తేదీ లోపు సమర్పించాలని సంబంధిత మండల తహసిల్దార్లను ఆదేశించారు. భూ వివాదాలను పరిష్కరించడమే సమగ్ర సర్వే ప్రధాన లక్ష్యమని...రీసర్వే ప్రక్రియలో నాణ్యత ప్రమాణాలు పాటించి పక్కాగా పకడ్బందీగా చేపట్టాలన్నారు. వివాదాలు లేని భూ రికార్డుల రూపకల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక పరిజ్ఞానంతో సర్వే పనులను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతోందన్నారు.
అన్ని మండలాల్లో పెండింగులో వున్న ఫార్మ్ 6, 7, 8 లకు సంబంధించి పెండింగ్ లో ఉన్న దాదాపు 5170 దరఖాస్తులను వేగవంతంగా, పారదర్శకంగా విచారించి ఈ నెల 21వ తేదీలోగా ఓటర్ల జాబితాలో నమోదు చేయాలని తాసిల్దార్ లను ఆదేశించారు. పర్యాటక ప్రాంతాలు, ఇళ్ల పట్టాలకు అవసరమైన భూములు, సాగునీటి ప్రాజెక్టులు, జాతీయ రహదారులకు సంబంధించిన భూసేకరణను త్వరితగతిన పూర్తి చేయాలని జేసీ ఆదేశించారు. అన్ని మండలాల్లో పెండింగ్ లో ఉన్న మ్యుటేషన్ దరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లకుండా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో లో డిఆర్ఓ పుల్లయ్య, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కామేశ్వరరావు, వెంకటశివ సంబంధిత డివిజన్, మండలాల ఆర్డీవోలు, తాసీల్దార్లు, సెక్షన్ సూపరింటెండెంట్ లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు పెరగాలి.

## -మాతా శిశు మరణాల సంఖ్య గణనీయంగా తగ్గాల.

## -వైద్యాధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్

అంధ్రప్రగతినంద్యాల, ఆగస్టు 19:
ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాల్లోనే గర్భిణులు ప్రసవం అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ వైద్యాధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాస్థాయి మాతా శిశు మరణాల (మెటర్నిటీ చైల్డ్ డెత్)పై అన్ని ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో డా. వెంకటరమణ, డిసిహెచ్ఎస్ కోఆర్డినేటర్ డా.జఫ్రుల్ల తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ మాతా శిశు మరణాలు గణనీయంగా తగ్గించేందుకు ప్రభుత్వ ఆసుపత్రులలోనే గర్భిణులు ప్రసవాలు జరిగేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఏఎన్ఎం, ఆశ వర్కర్లు తమ పరిధిలోని గర్భవతులను అనుసంధానం చేసుకొని తరచూ వైద్య పరీక్షలు నిర్వహిస్తూ ఆ మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఇప్పటివరకు నాలుగు మాతృ మరణాలు, మూడు శిశు మరణాలపై సంబంధిత వైద్యాధికారులు, ఏఎన్ఎం లతో కలెక్టర్ సమీక్షిస్తూ భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పురావృతం కాకుండా ప్రణాళిక బద్ధమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు జరిగే సమయంలో తలెత్తే లోపాలను గుర్తించి సరి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.
సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో 24 గంటల పాటు డాక్టర్లు అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ఆస్పత్రులలో పరికరాల కొరత ఉన్నట్లయితే ఆరోగ్యశ్రీ లేదా ఆసుపత్రి అభివృద్ధి నిధుల నుండి ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.




ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి సామాజిక ఆరోగ్య కేంద్రాలకు, ఏరియా హాస్పిటల్ లకు పేషెంట్లను తరలించేటప్పుడు సంబంధిత పేషెంట్ ఆరోగ్య పరిస్థితులపై రిఫరల్ హాస్పిటల్ సిబ్బందికి వివరించాలన్నారు. నంద్యాల ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో బ్లడ్ బ్యాంక్ కు సంబంధించి ఓల్డ్ బ్లడ్, ప్యాకెడ్ సెల్స్, ఎస్ఎఫ్ పి రక్త బ్యాగులను ఇచ్చే విధంగా నివేదికలు సిద్ధం చేసి పంపాలని కలెక్టర్ సూచించారు. ప్రతి ఆసుపత్రిలో సీటీజి మిషన్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులను ఆదేశించారు. గర్భవతులను 108 వాహనంలో పంపేటప్పుడు సంబంధిత ఏఎన్ఎం, ఆశ వర్కర్ వెంట వెళ్లి రిఫరల్ ఆసుపత్రిలో అప్పజెప్పేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత వైద్యాధికారులను ఆదేశించార

# పొరుగు రాష్ట్రాల్లో బండి సంజయ్ !

## - ఎన్నికల కోసం పలు రాష్ట్రాల్లో బండి సంజయ్ టూర్

## - జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సంజయ్ కు బాధ్యతలు

## - కేంద్రంలో బీజేపీ అధికార ప్రయత్నానికి పెద్దపీట

ఆంధ్ర ప్రగతి విజయవాడ ఆగస్టు 19:
తెలంగాణ బీజేపీ నేత బండి సంజయ్ ఏపీ పార్టీ వ్యవహారాల్లో బాధ్యతలు తీసుకుంటున్నారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా పని చేసిన బండి సంజయ్ ను పార్టీలో పరిణామాల నేపథ్యంలో తప్పించారు. కొత్త అధ్యక్షుడిగా కిషన్ రెడ్డిని నియమించారు. బండి సంజయ్ ను బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఏపీ పార్టీ రాష్ట్ర ఇంఛార్జ్ గా బండిని నియమిస్తారని ప్రచారం సాగుతున్న వేళ సంజయ్ ఈ నెల 21న ఏపీకి రానున్నారు.బండి సంజయ్ ఈ నెల 21న విజయవాడ రానున్నారు. ఏపీలో ఓటరు నమోదు ప్రక్రియను సమీక్షించనున్నారు. పార్టీ నాయకత్వం ఆయనకు అయిదు రాష్ట్రాలకు సంబంధించి ఓటరు నమోదు ప్రక్రియ బాధ్యతలను అప్పగించింది. మహారాష్ట్ర, గోవా, ఒడిశా, ఏపీలో బండి కార్యక్రమాన్ని పర్యవేక్షించనున్నారు.ఏపీకి చెందిన పార్టీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్ తమిళనాడు , కేరళ, కర్ణాటక, పుదుచ్చేరిలో ఓటరు నమోదు బాధ్యతలు నిర్వహించనున్నారు. తెలంగాణకు పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు రేఖా వర్మ నియమితులయ్యారు. ఇప్పుడు ఏపీలో బీజేపీ రాజకీయం ఆసక్తి కరంగా మారుతంది. జనసేనతో పొత్తు కొనసాగిస్తున్న బీజేపీ, టీడీపీ విషయంలో మాత్రం స్పష్టత ఇవ్వటం లేదు.వచ్చే ఎన్నికలలో జనసేనతో కలిసి పోటీ చేస్తామని బీజేపీ నేతలు చెబుతున్నారు. టీడీపీతో పొత్తు విషయంలో ఏపీ బీజేపీలో భిన్న స్వరాలు వినిపిస్తన్నాయి. తెలంగాణలో మాత్రం టీడీపీతో పొత్తు వద్దని అక్కడి నేతలు బీజేపీ నాయకత్వానికి స్పష్టం చేస్తున్నారు.



ఈ క్రమంలో ఏపీ బీజేపీ ఇంఛార్జ్ గా పని చేసిన సునీల్ దేవధర్ ను పార్టీ తప్పించింది.ఇప్పుడు ఆయన స్థానంలో బండి సంజయ్ కు బాధ్యతలు ఇస్తారని చెబుతున్నారు. దీని ద్వారా అటు తెలంగాణల, ఇటు ఏపీలోనూ బండి సంజయ్ సేవలను వినియోగించుకోవాలని పార్టీ భావిస్తోంది. పొత్తు రాజకీయల వేళ...పార్టీ సొంతంగా ఎదగాలనే భావ తో ఉన్న బండి సంజయ్ కు బాధ్యతలు అప్పగిస్తే రాజకీయంగా ఎటువంటి సమీకరణాలు చోటు చేసకుంటాయనేది ఆసక్తి కరంగా మారింది.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని మంత్రి హరీష్ రావుకు వినతి



జోగిపేట అందోల్) నియోజకవర్గం పరిధిలోని అల్లాదుర్గం,రేగోడు ,టేక్మాల్ మండల జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావుకు శనివారం హైదరాబాదులోని ఆయన నివాస%శీ% లో వినతి పత్రం అందజేశారు. ఇళ్ల స్థలాలు కావాలని ఇంతకు ముందు నుంచి ఉద్యమాలు చేస్తున్న ఎవరు పట్టించుకోవడం లేదని అందుకే స్వయంగా మీకు కలిస్తే న్యాయం చేస్తారని ఇక్కడి దాకా వచ్చామని మంత్రికి విన్న వించారు. ఉమ్మడి జిల్లాలో మెదక్ ,నర్సాపూర్,జహిరాబాద్ నారాయణఖేడ్ ల ఎమ్మెల్యేలు నియోజకవర్గా కేంద్ర లలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను మంజూరు చేశారని ,మండల కేంద్రంలో కాకుండా నియోజకవర్గ కేంద్రంలో అర్హులైన జర్నలిస్టుల అందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అల్లాదుర్గం టేక్మాల్ రేగోడు మండల జర్నలిస్టు లు పాల్గొన్నారు

# ప్రత్యేక హెూదా కోసం పోరాడుతున్న వికలాంగుడికి 5000/-ఆర్ధిక సహాయం

## -కవల సోదరులు జనసేన నాయకులు చందు,సుందర్.

అంధ్రప్రగతి నంద్యాల ఆగస్టు19:
శ్రీకాకుళం జిల్లా కు చెందిన నేయిల ప్రసాద్ అనే వికలాంగుడైనా యువకుడు ప్రత్యేక హెూదా కోసం ఇచ్చాపురం నుండి అనంతపురం వరకు తన మూడు చక్రాల సైకిల్ మీద యాత్ర చేపట్టి విజయవంతం గా పూర్తి చేసుకొన్నారు.నంద్యాల లో జనసేన నాయకులు చందు, సుందర్ లు ఆయనకు సన్మానం చేశారు. ఈ సందర్భంగాకవల సోదరులు చందు,సుందరమాట్లాడుతూ నేయిల ప్రసాద్ యాత్ర స్ఫూర్తి దాయకం అని ఆయన రాష్ట్ర భవిష్యత్తు కోసం పోరాడుతున్నారని ఆయన ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని అభినందించారు. నంద్యాల జనసేన పార్టీ తరఫున ఆయనకు ఎప్పుడు అండగా ఉంటామని హామి ఇచ్చారు. ప్రత్యేక హెూదా కోసం పోరాడుతున్న ప్రసాద్ పోరాటం వృధా కాదని సెప్టెంబర్ 10వ తారీఖున ప్రసాద్ గారు ఢిల్లీ చేరుకొని ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హెూదా గలాన్ని జంతర్ మంతర్ జంక్షన్లో వినిపించబోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో నంద్యాల జనసేన నాయకులు సాయి ప్రదీప్ రెడ్డిజనసైనికులు ఫక్రుద్దీన్,చిన్న, రవి తదితరులు పాల్గొన్నారు.





# చింతల పల్లె వాసు కు లయన్స్ క్లబ్ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ పురస్కారం.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 19:.
ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా నంద్యాల లయన్స్ క్లబ్ కళారాధన కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ ఫోటోగ్రాఫర్ చింతల పల్లె వాసు కు లయన్స్ క్లబ్ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ పురస్కారం అందజేసి ఘనంగా సత్కరించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు పీవీ సుధాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జి రవికృష్ణ, సూరన సరస్వత సంఘం అధ్యక్షులు డాక్టర్ గెలివి సహదేవుడు పాల్గొని మాట్లాడుతూ వాసు సుదీర్ఘకాలం అనేక స్వచ్ఛంద సంస్థలకు పాత్రికేయ ఫోటోగ్రాఫర్ గా సేవలు అందించారని ,పాత్రికేయ రంగంలో ఫోటోగ్రాఫర్ గా విశిష్ట సేవలు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ చందా చంద్రమోహన్, నంద్యాల లయన్స్ క్లబ్ కార్యదర్శి సోమేశుల నాగరాజు,కోశాధికారి మామిళ్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ ఎస్ ఐ శ్రీకాంత్ పోలీస్ జైపాల్ కు ఘన సన్మానం

జహీరాబాద్) పోలీస్ శాఖలో ఉత్తమ అవార్డు గ్రహీత లుగా ఎన్నికైన జహీరాబాద్ ఎస్ ఐ శ్రీకాంత్ మరియు పోలీస్ జైపాల్ లకు కె ఎం ఆర్ యువ సేన ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది..ఇటీవల 77వ స్వాతంత్ర్య దినోత్సవ శుభ సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హెూంమంత్రి మహమూద్ అలీ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు లను అందుకున్నారు. జహీరాబాద్ పట్టణం పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఎస్ ఐ గా శ్రీకాంత్ ఉత్తమ పోలీస్ గా జైపాల్ ను గుర్తించిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ జహీరాబాద్ సి ఐ రాజు ఛాంబర్ లో వారికి మర్యాద పూర్వకంగా కలసి ఘనంగా శాలువా పూలమాలలు తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కె ఎం ఆర్ యువ సేన కన్వీనర్ చింతల్ గట్టు శివరాజ్ మాట్లాడుతూ శాంతి భద్రతల కోసం నిర్విరామంగా ప్రజలకు తమ విలువైన సేవలు అందిస్తున్న పోలీస్ శాఖ అధికారుల సేవలు అభినందనియమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాయికోటి నర్సింలు, సీనియర్ వార్డు సభ్యులు దేవపుత్ర, విలేకరులు ప్రశాంత్ సికెందర్ జగదీష్,యువ సేన నాయకులు సి ప్రకాష్ షాలోమ్, రాజుకుమార్ ఫిరోజ్, తదితరులు పాల్గొన్నారు.ద

# బిఆర్ఎస్ నేత మ్యాతరి ఆనంద్ జన్మదినం జరిపిన జర్నలిస్ట్ లు

జహీరాబాద్) జహీరాబాద్,పట్టణంలో బిఆర్ఎస్ నాయకులు కోహిర్ మండల బిఆర్ఎస్ పార్టీ కాంటెస్టెడ్ జడ్పీటీసీ మ్యాతరి ఆనంద్ జన్మదినం సందర్భంగా జహీరాబాద్, కోహిర్ జర్నలిస్ట్ లు ఘనంగా ఆనంద్ జన్మదినం జరిపారు ఈ సందర్భంగా వారు జహీరాబాద్ పట్టణంలోని పచ్చతోరణం హెూటల్ నందు కేక్ కట్ చేసి ఘనంగా ఘనంగా జన్మదినం జరిపారు ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ లు అబ్దుల్లా సిద్దిక్, రత్నం పబ్బతి సంతోష్ కుమార్, రాయికోటి నర్సింలు, తాయబ్ అలీ, రాజు స్వామి,రోషన్, జగదీష్, రాజేందర్ బి ఆర్ ఎస్ యువ నాయకులు విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# ఏపీలో వాహనదారులు అలర్ట్.

## - చేతిలో మొబైల్ ఉంటే చాలు. -డ్రైవింగ్ లైసెన్సు, ఆర్సీ కార్డులకు సెలవు

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 19:
వాహనదారులు మొబైల్‌లో యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలంటే రవాణాశాఖ వెబ్‌సైట్‌లోకి వెళ్లాలి. ఆ తరువాత మీ లైసెన్స్, మీ బండి రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన రవాణాశాఖ పత్రాలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.ఏపీ ప్రభుత్వం ఆ రాష్ట్రంలోని వాహనదారులకు శుభవార్త చెప్పింది. వాహనంతో రోడ్డెక్కిన సమయంలో పోలీసులు ఆపినప్పుడు డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ కార్డులు చూపించాల్సి ఉంటుంది. ఆ ఇబ్బంది నుంచి ఏపీలో వాహనదారులకు ప్రభుత్వం ఊరట కల్పించనుంది. ఇకనుంచి రవాణాశాఖ మీకు జారీచేసే డ్రైవింగ్ లైసెన్సులు, ఆర్సీలు కార్డుల రూపంలో ఉండవు. మీ మొబైల్ ఫోన్‌లో సంబంధిత యాప్‌లో డౌన్‌లోడ్ చేసిన పత్రాలే దీనికి సరిపోతాయి. ఈ విషయాన్ని పేర్కొంటూ రవాణాశాఖ కమిషన్ ఉత్తర్వులు జారీ చేసింది. దీనికితోడు వాహనదారులకు రిజిస్ట్రేషన్ ఖర్చు ఆదా అవుతుంది. వాహనదారులు లైసెన్సులు, ఆర్సీలకు ఇప్పటి వరకు కార్డుకు రూ. 200, పోస్టల్ సర్వీస్‌కు రూ.25 ఇలా మొత్తం రూ. 225 చలానాతో కలిపి వసూలు చేస్తున్నారు. అయితే, తాజాగా రవాణాశాఖ కమిషన్ జారీ చేసిన ఉత్తర్వులతో ఇప్పుడు ఆ ఛార్జీలను వసూలు చేయడం లేదు. ఇప్పటికే లైసెన్సులు, ఆర్సీ కార్డులకోసం డబ్బులు చెల్లించిన వాహనదారులకు మాత్రం త్వరలో కార్డులను అందజేస్తారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల రవాణాశాఖకు సంబంధించి 'వాహన్ పరివార్'తో సేవలన్నీ ఆన్‌లైన్ చేసిన విషయం తెలిసిందే. దీంతో చాలా రాష్ట్రాల్లో కార్డులను తొలగించి డిజిటల్ రూపంలోనే పత్రాలు తీసుకొచ్చారు. తాజాగా ఏపీలోనూ ఆ విధానాన్ని ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చింది. ప్రభుత్వం తాజా నిర్ణయంతో.. తనిఖీల్లో భాగంగా పోలీసులు మీ లైసెన్స్, రిజిస్ట్రేషన్ కార్డు అడిగితే.. ఇక నుంచి మీ స్మార్ట్‌ఫోన్‌లో యాప్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకున్న పత్రాలను చూపిస్తే సరిపోతుంది. మొబైల్ లో ఏపీ ఆర్టీఏ సిటిజన్ యాప్ ద్వారా మీరు పత్రాలను డౌన్ లోడ్ చేసుకోవచ్చు. ఒకవేళ స్మార్ట్‌ఫోన్ లేనివారు పేపర్‌పై సంబంధిత పత్రాలను ప్రింట్ తీసుకొని మీ జేబులో ఉంచుకుంటే సరిపోతుంది.




వాహనదారులు మొబైల్‌లో యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలంటే. రవాణాశాఖ వెబ్‌సైట్ హెచ్‌టీటీపీఎస్//ఏపీఆర్‌టీఏసిటిజన్. ఈప్రగతి.ఓఆర్జీలో ఫాం 5 లేదా 23ని డౌన్‌లోడ్ చేసుకొని ధృవపత్రాన్ని తీసుకోవాలి. లేదా.. ఏపీఆర్‌టీఏసిటిజన్ అనే యాప్‌ను మీ ఆండ్రాయిడ్ మొబైల్లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. మీ వాహనాలను పోలీసులు ఆపినప్పుడు ఈ యాప్ ద్వారా మీ వాహన పత్రాలను చూపిస్తే సరిపోతుంది.వీటిని అనుమతించాలని తనిఖీలు చేసే పోలీసులు, రవాణాశాఖ, ఇతర శాఖల అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం.

ఆంధ్ర ప్రగతి డోన్ ఆగస్టు 19:.
నంద్యాల జిల్లా డోన్ పట్టణంలో డాగురె ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అడ్వకేట్ నాగభూషణం రెడ్డి లూయిస్ జాకస్ మండే డాగురె చిత్రపటానికి పూలమాల వేసి,డోన్ పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించి ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా అడ్వకేట్ నాగభూషణం రెడ్డి,సి ఐ ప్రవీణ్ కుమార్ లు మాట్లాడుతూ ఫ్రాన్స్ దేశస్థుడు లూయిస్ డాగురె 1837 లో ఫోటోగ్రఫీ ప్రాసెస్ ను అభివృద్ధి చేశారని,డాగురె ప్రక్రియలో సెన్సిటివ్ ఉపరితలం నుండి కాంతిని ఉపయోగించి ఫోటోలను తీసే పద్ధతికి డాగురె టైపు అనే పేరు పెట్టి 1839 ఆగస్టు 19 తేదిన ఫ్రెంచ్ ప్రభుత్వం పేటెంట్ హక్కులను డాగురే కు అందించిన ఈ రోజున ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం గా జరుపుకోవడం జరుపు కుంటున్నామని తెలియజేశారు,డోన్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వైస్ ప్రెసిడెంట్ లు ఔత్సాహిక యువ ఫోటో గ్రాఫర్లు మాట్లాడుతూ ఫోటోగ్రఫీతో ఎన్నో మధుర జ్ఞాపకాలను లికించచడమే కాకుండా సినిమా,మీడియా రంగాలలో ఫోటో అండ్ వీడియోగ్రఫీ అతి కీలకంగా మరిందని, ఫోటోగ్రఫీ మీద ఉన్న ఆసక్తిని వదులుకోలేక అవుట్ డోర్ ప్రోగ్రామ్స్ కు వెళ్ళినప్పుడు కొందరు ఫోటోగ్రాఫర్ సోదరులు ప్రమాదాలకు గురై, కొందరు అనారోగ్యాలతో మరణిస్తున్నారని అలాంటి వారి కోసం అన్ని రంగాలను గుర్తిస్తున్నట్టుగానే ప్రభుత్వాలు ఫోటోగ్రఫీ ని కూడా ఒక పరిశ్రమగా గుర్తించి 60 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్, చనిపోయిన ఫోటోగ్రాఫర్ల కుటుంబాలకు పాలసీలు వర్తింపజేసి తమను ఆదుకోవాలని వేడుకుంటున్నామని ఈ విషయం గురించిప్రభుత్వ పెద్దలను, ప్రతిపక్ష నాయకులను కలిసి వినతిపత్రం ఇవ్వాలను కుంటున్నామని తెలియజేశారు,ఈ కార్యక్రమంలో డోంట్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ప్రెసెంట్ ముక్తార్ ఆర్ట్స్ జాంగిర్, వైస్ ప్రెసిడెంట్ లలిత స్టూడియో





బాబు కుమార్, ఫాతిమా స్టూడియో మాబు, మిక్సింగ్ విశ్వం,జ్యోతి స్టూడియో శీను, రాము స్టూడియో రామ మోహన్,లాల్, యుగంధర్, జెమినీ ల్యాబ్ మధు, జూమ్ ల్యాబ్ రియాజ్,భాస్కర్ తదితర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.

# జగనన్న లేఔట్లలో ఇళ్ల నిర్మాణాలను సీరియస్ గా తీసుకోండి.

## -5 లక్షల ఇళ్లలో భాగంగా పెండింగ్లో ఉన్న 967 గృహాలు ఈనెల 30 తేదీలోగా పూర్తి చేయాలి.

## -హౌసింగ్ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్



అంధ్రప్రగతి నంద్యాల, ఆగస్టు 19:
నిరుపేదలందరికీ ఇళ్లు పథకం కింద జగనన్న లేఔట్లలో మంజూరైన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు హౌసింగ్ ఇంజనీర్లు సీరియస్ గా తీసుకొని ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ హౌసింగ్ ఇంజనీర్లు, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని వైయస్సార్ సెంటినరీ హాలులో జగనన్న లేఔట్లలో గృహ నిర్మాణాల పురోగతిపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. విజయవాడ కార్యాలయం వచ్చిన హౌసింగ్ ఎస్ఈ వెంకట రెడ్డి, హౌసింగ్ జిల్లా మేనేజర్ భాస్కర్ నాయుడు తదితరులు ఈ సమీక్షలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలను సీరియస్ గా తీసుకొని వేగవంతం చేయాలన్నారు. లక్ష్యం మేరకు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయని ఇంజనీరింగ్ అధికారులపై చర్యలు తప్ప ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల ఇళ్ల నిర్మాణాల్లో భాగంగా జిల్లాలో పెండింగ్లో ఉన్న 967 గృహాలు ఈనెల 30 తేదీలోగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాకు మంజూరైన 45,600 గృహాలలో ఇప్పటివరకు 8 వేల గృహాలు ఇంకా ప్రారంభం కాకపోవడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. రూప్ స్థాయి ఆర్సి స్థాయిలో పెండింగ్లో ఉన్న గృహాలను వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో, హౌసింగ్ ఇంజనీర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లను కలెక్టర్ ఆదేశించారు.

ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద మంజూరైన 12,967 గృహాలకు గాను 8,316 గృహాలు బిలో బేస్మెంట్ స్థాయిలోనే ఉన్నాయని...మిషన్ మోడ్ లో కంప్లీట్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కేంద్రం నుండి మంజూరైన నిధులు ఖర్చు చేస్తేనే మరిన్ని నిధులు కేంద్ర ప్రభుత్వం సమకూర్చే అవకాశం ఉందని ఈ మేరకు హౌసింగ్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పూర్తి చేసేందుకు సన్నద్ధం కావాలని కలెక్టర్ ఆదేశించారు. డోన్, ప్యాపిలి, మహానంది, కొలిమిగుండ్ల, బేతంచెర్ల తదితర మండలాల్లో పురోగతి అతి తక్కువగా ఉందని ప్రత్యేక చొరవ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

జగనన్న లే అవుట్ల కాలనీల్లో 96 ఆర్బీలు నిర్మించేందుకు మంజూరు చేశామని ఇప్పటివరకు ఇంకా ప్రారంభించలేదని.... వెంటనే ప్రారంభించి ఈనెల 30వ తేదీలోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత ఇంజనీర్లను ఆదేశించారు. నిర్మాణాలకు సంబంధించిన డిజైన్లను కూడా ఇచ్చామని... నామినేటెడ్ పద్ధతిలో నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు.

ఈ సమావేశంలో ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ మనోహర్, అన్ని మండలాల ఎంపీడీవోలు, హౌసింగ్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# పవర్ లిఫ్టింగ్ లో లీడర్స్ మోడల్ స్కూల్ విద్యార్థి కి బంగారు పతకం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 19:.
నంద్యాల పట్టణంలోని లీడర్స్ మోడల్ స్కూల్ విద్యార్థి ఏ. మధుతేజ పవర్ లిఫ్టింగ్ పోటీలలో బంగారు పథకం సాధించినట్టు పాఠశాల కరస్పాండెంట్ జె.రవి రాకేష్ జీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 16వ తేదీ వైజాగ్ లో జరిగిన రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ మరియు బెంచ్ ప్రెస్ పోటీలలో తమ విద్యార్థి మధు తేజ పవర్ లిఫ్టింగ్ సబ్ జూనియర్స్ 75 కేజీల పోటీలలో బంగారు పతకము మరియు బెంజ్ ప్రెస్ పోటీలలో కాంస్య పథకము సాధించాడని , మధుతేజ గతంలో కూడా జిల్లాస్థాయి పవర్ లిఫ్టింగ్, బెంచ్ ప్రెస్ పోటీలలో మొదటి స్థానం లో నిలిచారని తెలిపారు .మధు తేజ ను పాఠశాల ప్రిన్సిపల్ దీపాళి,ఉపాధ్యాయ బృందం తోటి విద్యార్థి ,విద్యార్థినులు అభినందించడం జరిగింది.






# ఘనంగా ముగిసిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు.

## -60 సంవత్సరాల కళ నెరవేరినందుకు

## ఆనందం వ్యక్తం చేస్తున్న పుసులూరు గ్రామ ప్రజలు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 19:.
నంద్యాల మండలము పుసులూరు గ్రామంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా ముగిసింది. కుందూ నది అవతల ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహము కాలక్రమేణా దెబ్బతినడంతో నూతన ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని ఆలయ నిర్వాహకులు దండే దస్తగిరి తెలిపారు. ఈ సందర్భంగా దస్తగిరి మాట్లాడుతూ గురువారం ప్రారంభమైన ప్రతిష్టా కార్యక్రమాలు గణపతి పూజ, పుణ్య ఆవాచనం, వాస్తు పూజ, నవగ్రహ పూజ, ప్రధానో హెూమం, గ్రామోత్సవము, జలాధివాసము, ధాన్య, పుష్పవాసము, షయ్యాదివాసము, మూల జపహెూమాలు, దర్శనము వంటి కార్యక్రమాలతో ప్రతిష్ట కార్యక్రమం శనివారం అత్యంత వైభవోపేతంగా జరిగినదని తెలిపారు. పుసులూరు గ్రామ ప్రజలు భారీగా పాల్గొని ప్రతిష్ట కార్యక్రమాన్ని విజయవంతం చేశారని దండే నారాయణ తెలిపారు. పుసులూరు గ్రామ ప్రజలే కాకుండా చుట్టుపక్కల ఉన్న ప్రాంత ప్రజలు కూడా వచ్చి ప్రతిష్టా కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు తీసుకొని అన్న ప్రసాదములి స్వీకరించి వెళ్లారని మాజీ సర్పంచ్ భవనాసి సతీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థలదాత దండే నాగేంద్రప్రసాద్, దండే ప్రభాకర్, గ్రామ సర్పంచ్ రాగెల రాము, లాయర్ కృష్ణారెడ్డి, భవనాసి పుల్లయ్య, కరుణామయ స్కూలు కరస్పాండెంట్ దండే వెంకట్ నరేష్, దండే సుబ్బారెడ్డి, దండే ఆదిశేషు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన ఇన్స్పెక్టర్లు



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 19:
కర్నూలు రేంజ్ డి ఐ జి ఏ స్ సెంథిల్ కుమార్ ఆదేశాలమేరకు ఇటీవల పదోన్నతి పొందిన సి ఐ లు అనగా ఏపిమస్తాన్ కర్నూల్ జిల్లా ఇంటలిజెన్స్ నుండి నంద్యాల జిల్లా కు మరియు ఎస్.సూర్యమౌళి నంద్యాల జిల్లా స్పెషల్ బ్రాంచ్ నుండి నంద్యాల జిల్లా కు బదిలీ అయిన సందర్భంగా నేడు నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి ని జిల్లా పోలీసు కార్యాలయం నందు పుష్పగుచ్ఛంతో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

# మహానంది లో హుండీ లెక్కింపు.



ఆంధ్ర ప్రగతి మహానంది ఆగస్టు19:
మహానంది దేవస్థానానికి సంబంధించిన ఉభయ ఆలయంలోని హుండీని శనివారం లెక్కించగా 33 లక్షల 32000 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.. యూఎస్ డాలర్లతోపాటు కొద్దిగా వెండి గ్రాముల్లో బంగారం వచ్చినట్లు తెలిపారు. కేవలం 35 రోజుల్లోనే ఈ ఆదాయం వచ్చిందన్నారు. ఆలయ అభివృద్ధికి మరియు మహానంది క్షేత్రంలో అమలవుతున్న నిత్య అన్నదాన ప్రసాదానికి భక్తులు విరివిగా విరాళాలు అందజేసి అభివృద్ధికి పాటుపడాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు ఇతర ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

# బాల అకాడమీ పాఠశాల నందు ఆసక్తికరంగా సాగిన నీలిరంగు ఆక్టివిటీ.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 19:
నంద్యాల పట్టణంలోని పార్క్ రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ పాఠశాలలో నేడు శనివారం రంగులు – ప్రత్యేకతలు కార్యక్రమంలో భాగంగా నీలి రంగు ఆక్టివిటీ చిన్నారులు మరియు ఉపాధ్యాయ బృందం ఎంతో ఆహ్లాదకరంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు నీలి రంగు దుస్తులు ధరించి, నీలిరంగు ఆట వస్తువులు తీసుకొని వచ్చారు. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన కరెస్పా%శీ%డెంట్ రవీంద్రనాథ్ మరియు ప్రిన్సిపల్ శ్రీమతి మాధవీలత మాట్లాడుతూ ఇంద్రధనస్సు లోపలి అంచున ఉన్న ఆరవ రంగు నీలిరంగు అని పిలుస్తారు.ఈ నీలి రంగు మాయాజాలాన్ని, సమృద్ధి మరియు సంపదను సూచిస్తుంది తెలివిని మరియు నియంత్రణ శక్తిని పెంచే రసాయనాలను ఉత్పత్తి చేసే శక్తి గలది అని నీలిరంగు యొక్క ప్రాముఖ్యతను తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కరస్పా%శీ%డెంట్ రవీంద్రనాథ్ మరియు ప్రిన్సిపల్ మాధవీలత చిన్నారులు మరియు ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

# కేసీ కెనాల్ లో నీటి .. జలకళ.. సాగుకు రైతన్న సిద్ధం.

ఆంధ్ర ప్రగతి మహానంది ఆగస్టు 19:



కేసీ కెనాల్,( కడప ,కర్నూల్) లో నీటి.. జలకళ. సంతరించుకోవడంతో రైతన్న సాగుకు సిద్ధమయ్యారు. గత రెండు నెలల నుంచి వర్షాలు లేక కేసీ మరియు తెలుగు గంగ కాల్వ కింద మరియు బోర్లు బావుల కింద పొలాలు బిల్లుగా మారాయి. ప్రకృతి వైపరీత్యాల కారణంగా గత కొన్ని రోజుల నుంచి వర్షాకాలం సగం పూర్తి అవుతున్న వర్షాలు పడకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. తెలుగు గంగా కు కూడా కొంత మొత్తంలో నీటిని విడుదల చేశారు. ఏ పంట వేయాలి ఏ పంట వేయకూడదు అనే సందిగ్ధంలో రైతులు పడిపోయారు. కేసీ కాల్వ కింద కొంతమంది రైతులు ధైర్యం చేసి అరా కోర పడుతున్న చినుకుల ద్వారా వరి నారుమల్ల పెంపకం అతి కష్టం మీద చేపట్టినట్లు తెలిపారు. ఒకవైపు వ్యవసాయ శాఖ రెవెన్యూ వర్గాలు మెట్ట పంటలు వేసుకోవాలని సూచిస్తున్నారు. ఆరుతడి పంటలు వేసుకోవాలని రైతులకు సూచిస్తున్న ఇది ఎంతవరకు సాధ్యమవుతుంది అనేది ప్రశ్నార్థకంగా మారినట్లు తెలుస్తుంది. రైతులందరూ ఒకే తాటిపై నిలిస్తే మెట్ట పంటలు వేసుకోవడం సాధ్యమవుతుందని అధికారులు చెప్తున్నారు. ఇది సాధ్యం కాదని రైతులు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా త్రాగు మరియు సాగు నీటి కోసం సరైన వర్షాలు లేకపోతే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది అని అధికారులు మరియు రైతుల నుండి వాదన వినవస్తుంది. నీరు లేక మండలంలోని చెరువులు వెలవెలబోతున్నాయి. తెలుగు గంగకు నీటిని విడుదల చేయడంతో చెరువులకు నీరు వచ్చే అవకాశం ఉందని రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు. అరాకొరగా తెలుగు గంగకు నీటిని వదిలితే చెరువులు నిండటానికి 20 రోజులు పైనే సమయం పడుతుంది అని రైతులు పేర్కొంటున్నారు. నీటి విడుదల తెలుగంగ కు పెంచాలని రైతులు డిమాండ్ . అధికారులు నీటి విడుదల విషయంలో అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూద్దాం.

# మావోనిస్ట్ మల్లా రాజిరెడ్డి మృతిపై రాష్ట్ర ఇంటెలిజెన్స్ రిపోర్ట్.



ఆంధ్ర ప్రగతి ఆగస్టు 19:
మావోయిస్టు పార్టీ అగ్రనేత మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్ తీవ్ర అనారోగ్యంతో దట్టమైన అడవిలో చనిపోయినట్లు ఇటీవల మీడియాలో వచ్చిన వార్తలపై రాష్ట్ర ఇంటెలిజెన్స్ పోలీసు వర్గాల నుంచి అనధికార సమాచారం అందింది. చనిపోయింది మల్లా రాజిరెడ్డి కాదని, సోషల్ మీడియా సహా ప్రధాన పత్రికలు, టీవీ ఛానెళ్లలో వచ్చిన వార్తలు, వైరల్ అయిన వీడియోలో ఉన్నది అతను కాదని అనధికారికంగా ధృవీకరించారు.
మావోయిస్టు వర్గాలు సైతం మల్లా రాజిరెడ్డి మృతి చెందలేదనే చెప్తున్నారు. ఫొటోలు, వీడియోలో ఉన్నది దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు హరఖ్ అలియాస్ శ్రీకాంత్ అని దాదాపుగా ధృవీకరించారు.
గుండెకు సంబంధించిన తీవ్ర అనారోగ్యంతో మైదాన ప్రాంతాల్లో చికిత్స పొందే అవకాశం లేక 2012 ఫిబ్రవరి 26న అడవిలోనే హరఖ్ చనిపోయారని, అప్పటి అతని వీడియో ఇప్పుడు మల్లా రాజిరెడ్డి పేరుతో వైరల్ అవుతున్నదంటూ అటు మావోయిస్టు పార్టీ వర్గాలు మరోవైపు స్టేట్ ఇంటెలిజెన్స్ పోలీసులు గుర్తు చేశారు.
మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ లేదా తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి పేరుతో ప్రకటన వచ్చిన తర్వాతనే దీనిపై మరింత క్లారిటీ వస్తుందని ఇంటెలిజెన్స్ వర్గాలు పేర్కొన్నాయి.
మల్లా రాజిరెడ్డి చనిపోయారంటూ వస్తున్న వార్తలను స్టేట్ ఇంటెలిజెన్స్ వర్గాలు ఛత్తీస్‌గఢ్ పోలీసుల నుంచి ఆరా తీసినప్పుడు ఆ వీడియో ఇప్పటిది కాదంటూ రిప్లై వచ్చినట్లు గుర్తుచేశారు. పైగా ఆ వీడియోలో ఉన్న వ్యక్తి హరఖ్‌గా తాను ఇప్పటికే గుర్తించామని, ఆ వీడియో పదేళ్ళ కిందటిదంటూ నొక్కిచెప్పారు. దీంతో చనిపోయిన వ్యక్తి మల్లా రాజిరెడ్డి అని ధృవీకరించడానికి ఎలాంటి ఆధారాలు లేకుండా పోయాడని మావోయిస్టు పార్టీ నుంచి ధృవీకరించే తీరులో ప్రకటన వస్తేనే చిక్కుముడి తేలిపోతుందని పేర్కొన్నారు.
మరోవైపు సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తీగలగుంటపల్లి గ్రామానికి చెందిన తొలి తరం మావోయిస్టు నేత కట్టా రామచంద్రారెడ్డి దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు మృతి చెందినట్లు వస్తున్న వార్తలపై కూడా ఛత్తీస్‌గఢ్ పోలీసుల నుంచి నిర్దిష్టమైన సమాచారం లేదని గుర్తుచేశారు.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 19:. నంద్యాల పట్టణంలోని శ్రీ రామకృష్ణ డిగ్రీ %డ% పీజీ కళాశాల నందు శుక్రవారం నాడు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి. రామకృష్ణారెడ్డి గారు మరియు కళాశాల డైరెక్టర్ జి.హేమంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించబడింది,మరియు కార్యక్రమానికి ముఖ్య అధితులుగా ప్రెసిడెంట్ మెడల్ విన్నర్ సతీష్ లాల్ కార్యక్రమానికి విచ్చేశారు.కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి.రామకృష్ణారెడ్డి, ప్రెసిడెంట్ మెడల్ విన్నర్ సతీష్ లాల్ కళాశాల డైరెక్టర్ జి.హేమంత్ రెడ్డి ,ఉపాధ్యాయిని-ఉపాధ్యాయులు, మరియు విద్యార్థులు హాజరయ్యారు.మరియు కళాశాల ఆధ్వర్యంలో జరిపిన ఫోటోగ్రఫీ పోటీలలో విద్యార్థులు పాల్గొన్నారు.సతీష్ తీసిన ఫొటోలను మరియు విద్యార్థులు తీసిన ఫోటోలను ప్రదర్శించారు.
కళాశాల డైరెక్టర్ జి.హేమంత్ రెడ్డి మాట్లాడుతూ ఫోటోల యొక్క గొప్పతనాన్ని మరియు మన కన్నే ఒక గొప్ప కెమెరా అని ఒక మంచి చిత్రమే ఎన్నో విషయాలు చెబుతుందని వివరించారు. హేమంత్ కి నీటి లోపల తీసే ఫోటోగ్రఫీ మరియు జంతు జీవితం యొక్కఫోటోగ్రఫీ పై మక్కువ ఎక్కువ అని తెలిపారు.
సతీష్ లాల్ గారు మాట్లాడుతూ తనుకు కళాశాలతో ఆరు సంవత్సరాలుగా అనుభందం ఉందని మరియు విద్యార్థులు చక్కగా పోటీలో పాల్గొన్నారని తెలిపారు.ఆయన 13 సంవత్సరాలుగా తెగల వారి ఫోటోగ్రఫీ లో ఉన్నారని తెలిపారు.
కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి. రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ, తన చిన్ననాటి రోజుల్లో ఫోటోగ్రఫీ ఎలా ఉండేదో చెబుతూ కొన్ని మంచి సూక్తులు చెప్పారు.విద్యార్థులు కూడా చదువుతో పాటు ఫోటోగ్రఫీ లో నైపుణ్యత సాధిస్తే సతీష్ లాగ గొప్ప ఫోటోగ్రఫర్లు అవుతారని ఆయన లాగా ఎన్నో అవార్డులు సాధిస్తారని తెలిపారు
కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోటోల పోటీలలో మూడో స్థానంలో సుభాష్ అర్జున్ బీకాం (సెకండ్ ఇయర్) నిలిచి ప్రైజ్ మనీ 2000 మరియు రెండవ స్థానంలో మాలిక్ భాష బి బి ఏ (థర్డ్ ఇయర్ ) ప్రైజ్ మనీ 3000 మరియు మొదటి స్థానంలో తౌసిఫ్ బీకాం (సెకండ్ ఇయర్) ప్రైజ్ మనీ 5000 గెల్చుకున్నారు.మరియు రెండు కన్సోలేషన్ బహుమతులు కూడా అందజేశారు.



ముఖ్య అతిథులుగా హాజరైనటువంటి ప్రెసిడెంట్ మెడల్ విన్నర్ సతీష్ లాల్ గారికి కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి. రామకృష్ణ రెడ్డి %డ% డైరెక్టర్ జి.హేమంత్ రెడ్డి చేతుల మీదుగా సన్మానించడం జరిగింది. చివరిగా ఈ కార్యక్రమం జాతీయ గీతం ఆలపణతో ముగిసింది.

# రైతులు ప్రతి ఒక్కరూ ఈ పంట నమోదు చేయించుకోవాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ ఆగస్టు19: పంటలు వేసిన రైతులు ప్రతి ఒక్కరూ ఈ పంట నమోదు చేయించుకోవాలని నంద్యాల మండల వ్యవసాయ అధికారి ప్రసాదరావు తెలిపారు. శనివారం నంద్యాల మండలములోని పులిమద్ది, రాయమాల్ పురం, పోలూరు గ్రామములో మండల వ్యవసాయ ఆదికారి, ప్రసాద రావు ఏ ఈ ఓ లతొ కలసి ఖరిఫ్ 2023 కాలానికి ఈ-పంట నమోదు ప్రక్రియను క్షేత్ర స్థాయిలో పరిశీలించడం జరిగినది. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ నంద్యాల మండలములో 7665 హెక్టర్ లు సాదారణ విస్తీర్ణము కాగా ఇప్పటి వరకు 1251 హెక్టార్లు వరి, మొక్కజొన్న, కంది, మిరప మరియు మినుము పంటలు సాగు చేసారు. రైతులు ప్రతి ఒక్కరు ఈ-పంట నమోదు చేయించుకోవాలని మరియు పంటల నమోదు చేసేటపుడు వాస్తవ నీటి ఆదారమును మరియు వాస్తవ కౌలుదారులను మాత్రమే నమోదు చేయాలని రైతు భరోసా కేంద్రాల సిబ్బందిని హెచ్చరించారు.
ఈ-పంట నమోదు వలన కలుగు ప్రయోజనాలు:

1.పంటల రుణాలు
2.పంట నష్ట పరిహారము
3.ఉచిత పంటల భీమా
4.ప్రభుత్వము ద్వారా లబించే పంటల మద్దతు ధర లు అందుతాయని తెలియజేయదమైనది.






## అసాంఘిక శక్తులకు ఆకర్షితులు కాకుండా, భవిష్యత్తుకు బంగారు బాట ఏర్పరుచుకోవాలి.

**-మొబైల్ ఫోన్స్ లో వచ్చే ఫేక్ యప్ లకు, లోన్ యాప్ లకు స్పందించకండి.**

**-చదువుకునే వయస్సులో మొబైల్ ఫోన్స్ కు దూరంగా ఉండండి .**

**-రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో సిరివెళ్ల కస్తూర్బా స్కూల్లో ఏర్పాటు**

**చేసిన కార్యక్రమంలో పాల్గొన్న నంద్యాల జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి.**

ఆంధ్ర ప్రగతి సిరివెళ్ల ఆగస్టు19:
రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో వైస్ చైర్మన్ మారుతి సహకారంతో సిరివెళ్ల కస్తూర్బా స్కూల్ విద్యార్థుల కోసం ఇన్వర్టర్ పంపిణీ చేసి, స్కూల్ ఆవరణంలో మొక్కలు నాటిన జిల్లా ఎస్పీ .
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన సిరివెళ్ల గ్రామంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో ఏర్పాటుచేసిన సదస్సులో జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినుల సౌకర్యార్థం రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ కాత్యాయని / సెవెన్ హిల్స్ హాస్పిటల్ గ్రూపు అధినేత మారుతి కుమార్ విరాళంగా అందించిన ఇన్వర్టర్ ను ప్రారంభించి, స్కూల్ ఆవరణంలో మొక్కలు నాటడం జరిగిందని రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అపత్కారా పరిస్థితులలో ఉపయోగపడే దిశ ఆఫ్ గురించి , ముఖ్యంగా బాలికల సంరక్షణ భవిష్యత్తు బంగారు బాటగా ఉండాలంటే ఇప్పటినుంచే ఎలాంటి జాగ్రత్తలు, ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలనే విషయాన్ని విద్యార్థునులకు సూచించారు. అలాగే బాలికలకు మంచి విద్య నేర్పడానికి సహకరిస్తూ, ఇంకా ఎలాంటి సేవా కార్యక్రమం చేయడానికి పోలీసు శాఖ ఎప్పటికీ ముందుంటుందని, విద్యార్థులు మంచి ప్రతిభ పొందడానికి ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని , అవసరమైతే రెడ్ క్రాస్ లాంటి సంస్థల సహకారంతో పోలీసు శాఖ సమన్వయంతో కస్తూర్బా స్కూల్స్ కు విద్యా పరంగానే కాకుండా అన్ని రకాల సహాయ సహకారాలు భవిష్యత్తులో అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్, వైస్ చైర్మన్ ల తో పాటుగా జిల్లా కార్యవర్గ సభ్యులు తెలకపల్లి చైతన్య, సిరివెళ్ల మండల నాయకులు ఎర్రగుంట్ల మద్దిలేటి, డిఎఫ్ఓ రాజు నాయక్, కస్తూర్బా స్కూల్ ప్రిన్సిపల్ జ్యోతి, ఉపాధ్యాయులు,విద్యార్థులు, సిరివెళ్ల ఎస్ఐ సురేశ్ తదితరులు పాల్గొన్నారు. రెడ్ క్రాస్ వైస్ చైర్మన్, సెవెన్ హిల్స్ హాస్పిటల్, కాత్యాయని గ్రూప్ అధినేత మారుతి కుమార్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో మా సెవెన్ హిల్స్ కాత్యాయని గ్రూప్ సహకారంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానని ఉపాధ్యాయ బృందం మమ్మల్ని కలిసి విద్యార్థులకు అవసరమయ్యే పరికరాలు అడగడం చాలా సంతోషకరమైన పరిణామం అన్నారు.
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా చైర్మన్ దస్తగిరి గారు మాట్లాడుతూ గౌరవ ఎస్పీ సహకారంతో పోలీస్ శాఖ వారితో సభ్యత్వ నమోదు చేయించడమే కాకుండా పోలీస్ శాఖ సమయం ఎంతో విలువైనదని ,అన్ని పాఠశాలలో ట్రాఫిక్ నిబంధనలు, మంచి నడవడిక, రక్త గ్రూపు అవగాహన తదితర అంశాలపై అన్ని పాఠశాలలు కళాశాలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## ఎరువులు పురుగుమందుల దుకాణాలపై తనిఖీలు నిర్వహించిన వ్యవసాయ అధికారులు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ ఆగస్టు 19:
నంద్యాల జిల్లా కలెక్టర్ డాక్టర్ మనీజీర్ జిలాని సామూన్ ఆదేశాల మేరకు జిల్లా వ్యవసాయ అధికారి మోహన రావు గారు 100 శాతము ఎరువుల మరియు పురుగు మందుల దుకాణాల తనిఖీ లకు ఆదేశాలు జారీ చేశారు. ఈ తనిఖీ లలో భాగంగా నంద్యాల మండలం వ్యవసాయ అధికారి ప్రసాద రావు గురువారము నుండి శని వారము వరకు నంద్యాల లోని ఎరువుల మరియు పురుగు మందుల దుకాణాలు అయిన గోపాల కృష్ణా ట్రేడర్స్, కొత్తపల్లి గ్రామము, అరుణా ఆగ్రో ఏజెన్సీస్, పులిమద్ది లోని జి. యమ్ క్రాప్ కేర్, శ్రీ లక్ష్మి గణేష్ ఆగ్రో కెమికల్స్, పోలూరు లోని పిఎసిఎస్ జేఎస్ రెడ్డి ఫర్టిలైజర్స్ %డ% పెస్టిసైడ్స్ లలో తనిఖీలు నిర్వహించడం జరిగినది.నంద్యాల మండలములోని ప్రతి ఎరువుల మరియు పురుగు మందుల యాజమానులు ప్రభుత్వం ( వ్యవసాయ శాఖ)నుండి అనుమతులు వున్న ఎరువులు మరియు పురుగు మందులు మాత్రమే అమ్మాలని, స్టాక్ బోర్డ్ ప్రతి రోజూ అప్డేట్ చేయాలని, ఎరువులు మరియు పురుగు మందులు కొన్న ప్రతి రైతు కి బిల్లు కచ్చితంగా ఇవ్వాలని తెలియజేశారు.ప్రతి ఎరువుల ధుఖాన యాజమానులు తప్పని సరిగా ఐ ఎం ఎఫ్ సి మెషీన్ లో మరియు ఫిజికల్ స్టాక్ రిజిస్టర్ స్టాక్ లు సమానంగా వుండాలని, అలాగే ఎరువులు కృత్రిమ కొరత సృష్టించి గరిష్ట చిల్లర ధర కన్నా ఎవరైనా ఎక్కువగా అమ్మితే వారిపై ఎఫ్ఎసి 1985 ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

